
అంజలీదేవి
అలంకార్ చిత్ర వారి
నాగదేవత
దర్శకత్వం.....
శాంతిలాల్ సోని
నిర్మాత.....
పి. సాంబశివరావు

అలంకార్ చిత్ర సమర్పించు

వినోద్ ఫిలింస్‌వారి

నాగదేవత

తారాగణం :

అంజలీ దేవి	...	మాలతి
శశికళ	...	మోహిని
లీలా చిట్నిస్	...	మహారాణి
మహిపాల్	...	మాధవుడు
బి. ఎం. వ్యాస్	...	భస్మాంగుడు
నిరంజన్‌శర్మ	...	మహారాజు



కథాసంగ్రహము

అనేక వందల సంవత్సరాలక్రితం భస్మాంగుడనే మాంత్రికుడు మహాదేవి త్రిశూలం పొందగలిగితే ముల్లోకాల్నీ జయించవచ్చనే దురాశతో దాని కోసం ప్రయత్నిస్తాడు. ఆ త్రిశూలమార్గం ఒకెఒక నాగకుమారుడికి తెలుసు. ఆ నాగకుమారుణ్ణి పట్టుకుని త్రిశూలమార్గం చెప్పమని నానా హింసలు పెడుతుంటాడు దుష్టమాంత్రికుడు.

అదేశపు యువరాజు మాధవుడు ఈ అత్యాచారంచూసి మాంత్రికుడితో పోరాడి నాగకుమారుణ్ణి కాపాడ గలుగుతాడు, కాని పోరాటంలో తనప్రాణాలు పోగొట్టుకుంటాడు. మహారాణి తనఏకైక కుమారుణ్ణి రక్షించమని "నాగదేవత"ను ప్రార్థిస్తుంది. నాగదేవత ప్రత్యక్షమై నాగకుమారుడి ఆత్మను మాధవుడిలో ప్రవేశపెట్టి మాధవుణ్ణి పునర్జీవితుణ్ణి చేస్తాడు. ఈరహస్యం వచ్చే మహాశివరాత్రి వరకు మరోప్రాణికి తెలియకూడదని ఆంక్షవిధిస్తాడు "నాగదేవత". ప్రాణం పోయిన నాగకుమారుడి అస్థిమాలను మహారాణి మెడలో ధరించి కంటికి రెప్పలా కాపాడాలని, మెడలోనుంచి అస్థిమాలను తీసిన మరుక్షణం మాధవుడు జీవచ్ఛవంలా మారిపోతాడని చెప్తాడు "నాగదేవత". మహాశివరాత్రిలోగా మాధవుడి వివాహ ప్రసక్తికూడా తలపెట్టరాదని నియమం విధిస్తాడు "నాగదేవత". నాగకుమారుడు అసంపూర్తిగా వదలిన వ్రతం మాధవుణ్ణి సంపూర్తి చెయ్యమని ఆదేశించి అదృశ్యమవుతాడు "నాగదేవత".


తన మంత్రశక్తివల్ల ఈ రహస్యం తెలుసుకున్న దుష్టమాంత్రికుడు మోహినిఅనే నాగకన్యను సృష్టించి మహారాణి మెడలోని నాగాస్థిమాలను తీసుకురమ్మని పంపుతాడు. మోహిని మాధవుని రాజ్యంలో ఆస్థాన నర్తకిగా ప్రవేశించి రాజానుగ్రహం పొందుతుంది.

పునర్జీవితుడైన మాధవుడు మాలతి అనే గంధర్వకన్యను ప్రేమిస్తాడు. మాలతి తన ప్రియుడికోసం తల్లితండ్రులను తనలోకాన్ని కూడా త్యజించి భూలోకం వచ్చేస్తుంది. వెంటనే తనను వివాహం చేసుకోమని మాధవుణ్ణి ప్రార్థిస్తుంది. కాని "నాగదేవత" ఆదేశానుసారం శివరాత్రిలోగా మాధవుడు తన వివాహం విషయం అనుకోగూడదు.

ఆస్థానంలో ప్రవేశించిన మోహిని తగిన అదును చూసుకుని తన సర్పాకారంలో వచ్చి మహారాజును కాటేస్తుంది. మహారాజు మరణిస్తాడు. దుఃఖసాగరంలో వున్న మహారాణి వద్దకు మోహినివచ్చి మహారాణి మెడలోవున్న నాగాస్థిమాలనుఇస్తే మహారాజును జీవింపచేస్తానంటుంది. మహారాణికి విషమపరిస్థితి వస్తుంది. అస్థిమాలను ఇస్తే తన ఏకైకకుమారుడు మరణిస్తాడు. ఇవ్వకుంటే భర్త మరణిస్తాడు. ఒక మహాఇల్లాలికి పుత్రవియోగమా- భర్తృ వియోగమా- ఏది భరింపరానిది. తన వారి నందరినీ వదలివచ్చిన మాలతిని మాధవుడు పెండ్లి చేసుకుంటాడా- "నాగదేవత" లో చూడండి.



పాటలు



పాట. 1. **రచన : వేటూరి**


పాడినది : జానకి అండ్ బృందం

మేలుకో!! మేలుకో! ఏలుకో...!
జయ మహేశ జటాజూట గళశోభిత కాలకూట
తీక్ష్ణనయన చంద్రమౌళీ జయహో రుద్రాక్షమాలీ
దేవా! మహిమా అపార వేద సాద సారా
గౌరి అర్ధాంగ సంగ ప్రేమాంకిత అంతరంగ
కోటిసూర్య భాసమాన సుర సేవిత చరణా! ॥ దేవా ॥

నిన్నే నమ్మిన నిఖిల జగతికీ నీవే ఆధారం
హే శంభూ హే దీనావన నీ చరణం భవతరణం మహేశా
శరణం భవచరణం ॥ నిన్నే ॥

శిరమున గంగ చిందులు వేయగ కురిసే చల్లదనాలూ
మౌళిని బాలా చంద్రుడు వెలయ విరిసె దయాకిరణాలు
మంగళగౌరి కోరి కొలువగ మీ అనురాగాలే వరాలు ॥ శరణం ॥

విషం ధరించి కాచితివంట నీలకంఠ జగదీశా
నృత్యకళలు వెలయించితివంట ఓ నటరాజ గిరీశా
పిలచి భక్తులా మొరాలింతువట భోలాశంకరుడవై మహేశా ॥ శరణం ॥



పాట. 2. రచన : వీటూరి

పాడినది : ఎల్. ఆర్. ఈశ్వరి


చూడుమ ! కృష్ణయ్య మురళీ స్వరాలే
వినీ

ప్రియ ! కృష్ణయ్య మురళీ స్వరాలే వినీ
ఎదలు చల్లనాయే జగాలే లీనమాయే ॥చూడుమ॥

పదిమందిలో చూసి కనుసైగ చేసే
మలిసంజ వేళ రమ్మని నన్ను పిలిచే
మురళీ మ్రోగించెనె కవ్వించె తానే
ఆ మత్తుమందు లోన హాయి హాయి మొహమేదో
మనసు మరగించి నన్ను కరగించెనే కదిలించెనే
తెగించి వెళ్ళలేనే వలపు వీడలేనే ॥ప్రియ కృష్ణయ్య॥

పొదరింటి లోనా ఏదో సవ్వడాయే
దరిచేరగానే బలే మోసమాయే
సిగపూలు తెగనవ్వి నను గేలి చేసే
మొగమాటమాయె మోహనుడే కను చాటై పోయే !
నను మోసగించేనే బల్ టక్కరి బలేతుంటరి !
మనసు తీరలేదే మోమైనా చూడలేదే ॥ప్రియ కృష్ణయ్య॥

పాట. 3. రచన : వీటూరి



పాడినది : సుశీల అండ్
సత్యారావు


మాలతి: కనవోయీ యౌవ్వన లీలా! మేళవించె తీయని జోలా
ఈ రేయిలో ఓ రాజా ఈ హాయిలో...

మాధవ: మధురమైన వెన్నెల వెలయ! మనసుమనసు పాడెను చెలియా
ఈ రేయిలో ఓ చెలియా ఈ హాయిలో...

మాలతి: కొసరికొసరి కొంటెతనాలా కోయిలమ్మ కూసెనోయీ
కోయిలమ్మ కూసెను
ముసిరిముసిరి మదిలో మోహం భావాలు దూసెను
కుసుమించె పూవులవాలే తోటవోలె తూలే రాజా
ఈ రేయిలో ఓ రాజా ఈ హాయిలో

మాధవ: నీలికురులు నాట్యాలాడే సోయగాల మోమునా నీ
నయగారాల మోమునా
చిలికించే నవరాగాలే నీ మధుర భావనా
మేలిముసుగు జిలుగున దాగీ కన్నులేవో గుసగుసలాడే
ఈ రేయితో ఓ చెలియా ఈ హాయిలో

మాలతి: తన వలపే పున్నమికాగా తరించేను చంద్రికా
అదె అనురాగానికి కానుకా
మోహినినై చంద్రుని కూడే మోహాలు తీరకా
తారకలే మాలికలాయే విలాసాల వేడుకలాయే ఈ రేయిలో
ఓ రాజా ఈ హాయిలో!



పాట. 4. రచన : వీటూరి

పాడినది : సుశీల, వసంత అండ్ బృందం

ఏమిలేకుండనే గుండె ఝల్లు మన్నది
సామిరాగా సరాగాల కేమౌనో...? ॥ ఏమి ॥

కనులు పోరాడునే మనసు చెరలాడునే
పోరిపోరి ఒకేసారి అగునులే దరి చేరునులే ॥ ఏమి ॥


వెలిగే కనులందు నా రాజీవేళ అలల ఫలియించు రేరాజు లీలా
ప్రియుడు రాడాయెనే చంద్రుడేతెంచెనే
ప్రియుడురాగా ఇదేవేళ ఏమౌనే...? కథ ఏమౌనే...?
మోహమే ఆగదే కాలమే సాగదే
పగలు రేయీ ఒకేరీతి తోచునులే మురిపించునులే ॥ ఏమి ॥

పాట. 5. రచన : వీటూరి

పాడినది : జానకి

ధరణిమాతా ! జీవనదాతా ! వినునా మొరా పరాకేలా
బ్రతుకే నేడు భారమాయె మా ప్రణయమ్మె విషాదాలా
ఆశా నిరాశా మదిలో 'ఓ' యనగా
విభుని తోడుకొని చరించేనే యోగినిగా ॥ ఆశా ॥

పతితోడ ఊరేగె కళ్యాణ బాలా
శృతి హీనమై పాడె కన్నీటి జోలా
కలలే కల్లలు చేసే విధికి వేడుకలా ॥ ఆశా ॥




దయామయా హే గగన దేవతా
ఇదియా నీ మరియాదా
ఎడారి ఎండల గుండెలు రగిలే
దీనులనే కనరాదా
చరచర సాగే మేఘములారా రండీ వర్షించండీ
బీరాన పతినీ బ్రతికించండీ సుధర వ్యధలు దీర్చండి ॥ ఆశా ॥
చీకటిలోనా చిక్కనదానా నా పిలుపే వినలేవో
అణువణువే మీ ప్రతిరూపమ్మో అభయము నీయగరావో
నీవే ప్రాపు దారి చూపు పెనుచీకటులే మాపూ
పరాకేల పాలించగరావో జీవన జ్యోతివిగావో
గమ్యము చూపగ రావో ॥ ఆశా ॥

పాట. 6. రచన : పీటూరి

పాడినది : జానకి

నీ యెదుటే ఆ నాడు ఫలించే మా వివాహమ్మో
నీ యెదుటే ఆ నాడు తరించే మా అనురాగమ్మో
నీ యెదుటే ఈ నాడు జ్వలించే పరాభవానలమే
నీ యెదుటే నా సర్వము బోవ వలదీ మౌనమ్మో
సకలమ్ము చీకటాయె విషమాయె మధురగాధా
కృపతో నాదు మనవీ ఆలించి దయ గనరాదా ॥ సకలమ్ము ॥
నా ప్రేమ లతీకవాడీ తొలిపూతలోనె రాలె
అనురాగ జీవజ్యోతీ సుడిగాలిలోన తూలె
నగుబాటులాయె బ్రతుకే కన్నీట కరిగెగాదా ॥ కన్నీట ॥
కృపతో నాదు మనవీ ఆలించి దయగనరాదా ॥ సకలమ్ము ॥



ఇకనైన నిదుర వదలీ అభయమ్మొ
నీయరాదా
కరుణించి నాదు పతినీ దరిచేర్చి
కావారాదా


నీపైన యిదే ఆనా కాపాడరా బిరానా
ఓ దేవ రా బిరానా ఓ దేవ రా బిరానా

పాట. 7. రచన : వీటూరి

పాడినది : జానకి

రగిలే మానస వీణను మ్రోగించరా
ప్రణయ ప్రధాన పయనించు వేళ నిప్పులవానా కురిసినదీ
సుధలను చిందే హృదయములోనా రుధిర స్రవంతీ విరిసినదీ
అనురాగము పలికిననాడె నా ఆశా తంత్రులు వీడే
నాలో వియోగం వ్యధలే ॥ రగిలే ॥

ప్రళయ భంగిమల నృత్యముచేసి మృత్యువు కరములె సాచినదీ
చంద్రునిమింగే రాహువులీలా విధి మా వెలుగే దోచినదీ
అశ్రువులే గానమాయె ప్రకృతే విలీనమాయె
నను గావ రాదా వరదా ॥ రగిలే ॥



వెల 19 నయా పైసలు nP.

సాంకేతిక నిపుణులు

మాటలు	...	మహారథి
పాటలు	...	వీటూరి
సంగీతం	...	కోదండపాణి
నేపథ్యగాయకులు	...	సుశీల, జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి, వసంత, సత్యారావు
ఫొటోగ్రఫీ & ట్రిక్స్	...	బాబూభాయ్ ఉదేషి W. I. C. A.,
స్టూడియో	...	జయంతి సౌండ్ స్టూడియో
రికార్డింగ్	...	తిరునారాయణ & సుబ్బయ్య
పబ్లిసిటీ	...	స్టూడియో ఊరంకి స్టూడియో సరాగం
పబ్లిసిటీ ఏజంట్స్	...	తారక

నిర్వహణ :
పి. సాంబశివరావు

దర్శకత్వం :
శాంతిలాల్ సోని

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్ర : ప్రీమియర్ ఫిలింస్

నైజాం : ఉషా ఫిలిమ్స్

సీడెడ్ : భాస్కర్ పిక్చర్స్

తదుపరి చిత్రం

హైదరాబాద్ మూవీస్

ప్రొడక్షన్ నెం. 3

దర్శకత్వం :

సి. యస్. రావు

నిర్మాత :

పి. గంగాధరరావు

...నటవర్గం...

జమున, జగ్గయ్య, వాసంతి, చలం, రాజశ్రీ,

రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత,

గుమ్మడి, కన్నాంబ.



నైజాం :

ఉషా ఫిలిమ్స్

విడుదల

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ - 8.